క్లుప్తంగా

అర్హులందరికీ పింఛన్ల మంజూరు



పింఛన్లు అందజేస్తున్న ఎంపీడీవో, ఉప సర్పంచ్

మాడుగుల రూరల్: అర్హులందరికీ ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేస్తుందని ఎంపీడీవో జయప్రకాష్‌రావు తెలిపారు. చీడికాడ మండలం జైతవరంలో కొత్తగా మంజూరైన పది పింఛన్లను గురువారం ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఉప సర్పంచ్, మండల సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య మాట్లాడుతూ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చొరవతో కొత్త పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. ఈవోపీఆర్డీ కామేశ్వరావు, పంచాయతీ కార్యదర్శి పట్నాల గోపి, వీఆర్వో కోడూరు గౌరీశంకర్‌రావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల వినతి

నర్సీపట్నం: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమగ్ర శిక్షా ఉద్యోగులు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. మూడు నెలలుగా జీతాలు చెల్లించలేదని, మినిమం టైం స్కేల్‌తోపాటు పలు సమస్యలను సంఘం నాయకులు వెంకట్రావు, సతీష్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

వచ్చే నెల 19న కాపు వన సమారాధన

మాడుగుల రూరల్: కాపు సంక్షేమ సేన అనకాపల్లి జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో వచ్చే నెల 19న కోటవురట్లలో కాపు వనసమారాధన నిర్వహించనున్నట్టు కాపు సంక్షేమ సేన అనకాపల్లి పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు నగిరెట్టి గంగబాబు తెలిపారు. గురువారం ఆయన మాడుగుల మోదకొండమ్మ ఆలయం వద్ద పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ మాజీ మంత్రి కాపు సంక్షేమ సేన వ్యవస్థాపకుడు చేగొండి హరి రామజోగయ్య నాయకత్వంలో రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. మాడుగుల నియోజకవర్గ అధ్యక్షుడు కోన దుర్గా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు, జిల్లాలో వివిధ నియోజకవర్గాలకు చెందిన కార్యవర్గ సభ్యులు, అధ్యక్ష, కార్యదర్శులు, పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

రోలుగుంట: మండలంలోని పరవాడ 132 కేవీ పరిధి కొర్రుప్రోలు లైనులో మెయింటెనెన్స్ పనులు నిమిత్తం శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ నర్సీపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ వి.డి.వి. రామకృష్ణారావు గురువారం తెలిపారు. ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు కరెంటు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు గమనించి సహకరించాలని సూచించారు.

యాచకులకు ఆహార పొట్లాల పంపిణీ



రోడ్డుపై అనాథులకు భోజనం అందిస్తున్న సభ్యులు

రావికమతం: కొత్తకోట గ్రామానికి చెందిన హెల్పింగ్ హేండ్ ఫర్ పూర్ పీపుల్ సంస్థ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కొవ్వూరు అనాథాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కొత్తకోట నుంచి నర్సీపట్నం వరకూ రోడ్డుపై యాచకులకు ఆహార పొట్లాలను అందించారు. గ్రామంలో కుటుంబీకులు దూరమై అనాథగా మారిన ద్వారపురెడ్డి నాయుడు, మతిస్థిమితం లేని వృద్ధుడిని దత్తత తీసుకున్నారు. వీరికి రోజూ మధ్యాహ్న భోజనం అందిస్తామని నిర్వాహకులు విరోతి ఆనంద్, పప్పు శ్రీనివాసరావు, జవాసి రాజా, గెంజి రాజ్‌కుమార్, కోలా కోటేశ్వరరావు తెలిపారు.

చౌడువాడలో అన్నసమారాధన

కె.కోటపాడు: ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చౌడువాడలో కుంచా వీధి వినాయక మండపం వద్ద గురువారం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. చౌడువాడ, మల్లంపాలెం గ్రామాల భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. రాత్రికి వినాయక విగ్రహ నిమజ్జనం చేశారు.

గ్రామ స్థాయిలోనే కార్పొరేట్ వైద్య సేవలు

- 'జగనన్న ఆరోగ్య సురక్ష' చరిత్రాత్మకం
- నిపుణులైన వైద్యులతో ఉచిత వైద్య శిబిరాలు
- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్యే గణేష్



తెనుగుబూడిలో స్టాళ్లను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



నర్సయ్యపేటలో వ్యవసాయ స్టాల్‌ను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



మాకవరపాలెం: ఐసీడీఎస్ స్టాల్‌ను సందర్శిస్తున్న ఎమ్మెల్యే గణేష్, తదితరులు

కె.కోటపాడు/దేవరాపల్లి: పేదలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్య సేవలందించడానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన ‘జగనన్న ఆరోగ్య సురక్ష’ దేశ చరిత్రలోనే నిలిచిపోతుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. కె.కోటపాడు మండలం ఎ.కోడూరు, దేవరాపల్లి మండలం తెనుగుపూడిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించారు. వీటిని గురువారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రక్త పరీక్షలు, బీపీ, సుగర్, టోకెన్ జారీ, మందుల పంపిణీ కౌంటర్లను, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించారు. వైద్య నిపుణులు అందిస్తున్న సేవల గురించి రోగులను ఆరా తీశారు. కంటి రోగులకు కళ్లద్దాలను ఆయన అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాల్లో 105 రకాల మందులను, 14 రకాల ల్యాబ్ టెస్టులను చేస్తున్నారన్నారు. అత్యవసరమైతే పట్టణాల్లో కార్పొరేట్ ఆస్పత్రులకు తరలించి ఉచిత వైద్యం చేయిస్తున్నారని తెలిపారు. తెనుగుబూడిలో చిన్నపిల్లల వైద్య నిపుణులు భవానీ ప్రసాద్, జనరల్ వైద్యులు ఎస్. లలిత, జి. గోవిందరెడ్డి 249 మందికి వైద్య సేవలందించారు. 360 మందికి ల్యాబ్ టెస్టులు చేశారు. ఎ.కోడూరులో 510 మందికి వైద్య సేవలందించినట్లు లంకవానిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి శైలజ తెలిపారు. ఈఎన్‌టీ, ఆప్తాలమిక్, జనరల్ ఫిజీషియన్ వైద్యులు రమారెడ్డి, విద్యాధర్, సాయికిరణ్, నిర్మల వైద్య సేవలందించారు. ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, తహసీల్దార్ జె.రమేష్‌బాబు, ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, ఈవోపీఆర్డీ ప్రసాద్, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి. సంతోషి నళిని, ఎంఈవో డీవీడీ.ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబూరావు, ఎంపీటీసీ లెక్కల గౌతమి శంకరరావు, సర్పంచ్‌లు బొడ్డు అక్కునాయుడు, గూడెపు రాము, దాసరి సంతోష్‌కుమార్, కిల్లాన శ్రీనివాసరావు, సలాది కొండలరావు, దాసరి గోవిందరావు, భీమిన పోతురాజు, విసారపు అప్పారావు, ఉప సర్పంచ్‌లు కాటిపాం పెదనాయుడు, దొగ్గ దేముళ్లు, గ్రామ సచివాలయ కన్వీనర్ బొడ్డు ప్రకాసి, మాజీ వైస్ ఎంపీపీ పాటూరి ఈశ్వరరావు, కె.నానాజి, ప్రధానోపాధ్యాయుడు కామేశ్వరరావు పాల్గొన్నారు.

● దిబ్బిడి వైద్య శిబిరాన్ని పరిశీలించిన విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: ప్రభుత్వం ప్రతి సచివాలయంలో ఏర్పాటు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసికోవాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. గురువారం దిబ్బిడిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. రోగుల వివరాలు, వైద్య సేవలు, మందులు, పరీక్షలు, తదితర వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులతోపాటు విప్ ధర్మశ్రీ వైద్య సేవలు పొందారు. ధనవంతులు మాత్రమే కార్పొరేటు ఆస్పత్రిలో లక్షలు బిల్లులు చెల్లించి వైద్య సేవలు పొందుతారన్నారు. పేదలకు సైతం ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందించాలన్న సంకల్పంతో సీఎం జగనన్న పల్లెలకు వైద్యులను పంపించారన్నారు. వైద్య శిబిరంలో దీర్ఘకాలిక రోగులను గుర్తించి ఉచితంగా ఆపరేషన్లు చేసి వారి ఆరోగ్యాలను కాపాడుతున్నారన్నారు. వైద్యులు వినయ్, పి. విజయలక్ష్మి, కె.వి. కిరణ్, మంజూష 285 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, గొంపా చినబాబు, సర్పంచ్ పెదిరెడ్ల మాణిక్యం, మాజీ సర్పంచ్ గొంపా అప్పారావు, స్కూల్ కమిటీ చైర్మెన్ పాతాళ సత్తిబాబు, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సువర్ణరాజు పాల్గొన్నారు.

● ప్రజల చెంతకే వైద్యం

నర్సీపట్నం/మాకవరపాలెం: ప్రజల చెంతకే వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి అర్బన్ హెల్త్ సెంటర్ పరిధి సచివాలయాలకు సంబంధించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురుకుల పాఠశాలలో గురువారం నిర్వహించారు. మాకవరపాలెం మండలం కొండల అగ్రహారంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆయా వైద్య శిబిరాలను ఎమ్మెల్యే సందర్శించారు. అనంతరం విద్య, ఐసీడీఎస్, ప్రకృతి సేద్య సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ జబ్బులతోపాటు బీపీ, సుగర్, గుండె, కంటి సంబంధిత రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు, కళ్లజోళ్లు అందజేస్తున్నామన్నారు. అవసరమైతే ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రెఫర్ చేసి అక్కడ మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. పెదబొడ్డేపల్లిలో వైద్యులు భవాని, లిల్లీ, సాలని, రాజు శిబిరంలో వైద్య సేవలు అందించారు. కొండల అగ్రహారంలో 320 మందికి వైద్య సేవలు అందించారు. వీరిలో 8 మందికి మెరుగైన వైద్య సేవలు అందించాలని గుర్తించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ కనకారావు, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీడీవో అరుణశ్రీ, తహసీల్దార్ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గోవిందరావు, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రశాంతి, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, సచివాలయ మండల కన్వీనర్ రమణ, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, పార్టీ నాయకులు సుర్ల శేఖర్, సర్పంచ్ అచ్చియ్యమ్మ, నేతలు హరిబాబు, భద్రాచలం పాల్గొన్నారు.

మాడుగుల: జగనన్న ఆరోగ్య సురక్షలో గురువారం సురవరంలో 389 మంది బి.పి, సుగర్, మలేరియా, టైఫాయిడ్, కఫం, థైరాయిడ్ తదితర వ్యాధులకు వైద్యాధికారులు సంతోష్, రేవతి, ప్రసాద్‌పాత్రుడు, లీలా ప్రసాద్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, సర్పంచ్ కోట్ని జయమ్మ, ఎంపీటీసీ శ్రీనాథు సూర్యకాంతం, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీనాథు జగ్గారావు, యన్నంశెట్టి వెంకటరమణ, పాము వెంకటరావు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: చీడికాడ మండలం జైతవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ కురచా జయమ్మ ప్రారంభించారు. ఐసీడీఎస్, వ్యవసాయ వారు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం 300 మంది రోగులను పెదగోగాడ పీహెచ్‌సీ వైద్యుడు దాడి అప్పారావు నాయుడు, చీడికాడ పీహెచ్‌సీ వైద్యుడు సునీల్‌కుమార్, ఆప్తాలమిస్టు సతీష్, ఆర్థోపెడిక్ శరత్‌బాబు పరీక్షించారు. జైతవరం, బి.సింగవరం, గ్రామాలకు చెందిన ప్రజలు వైద్య సేవలు పొందారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, ఉప సర్పంచ్, మండల సచివాలయాలు కన్వీనర్ ఈర్లె చైతన్య, ఎంపీడీవో జయప్రకాశ్‌రావు, ఎంఈవో బోంజిబాబు, ఈవోపీఆర్డీ కామేశ్వరావు, పంచాయతీ కార్యదర్శి పట్నాల గోపి, వీఆర్వో కె. గౌరీశంకర్, వలంటీర్లు పాల్గొన్నారు.

రావికమతం/చోడవరం: ప్రజల ఆరోగ్యానికే పెద్ద పీట వేయాలనే ఉద్దేశంతో రావికమతం మండలం పి.పొన్నవోలులో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతమైంది. ఇక్కడ 352 మంది రోగులకు బీపీ, సుగర్ తదితర పరీక్షలు చేశారు. వైద్యుల వద్దకు వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, కన్వీనర్లు చొరవ చూపి రోగులను తీసుకెళ్లారు. ఈ శిబిరాన్ని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. వైద్యులను అభినందించారు. ఎముకల స్పెషలిస్ట్ వైద్యుడు మోహనరావు, ఆప్తాలమిస్ట్ సువర్ణ, రావికమతం, కొత్తకోట పీహెచ్‌సీ వైద్యాధికారులు శ్రీనివాస్, సురేఖ, వైద్యసిబ్బంది రోగులకు సేవలందించారు. తమ గ్రామానికే వచ్చి వైద్యంతోపాటు మందులివ్వడం చాలా మంచి కార్యక్రమం అని ఈ సందర్భంగా రోగులు విరోధి రాములు, చినమ్మలమ్మ, సర్పంచ్ విరోధి రాజారావు తెలిపారు. మండల ప్రత్యేకాధికారి కిరణ్, తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపీడీవో వెంకన్నబాబు పర్యవేక్షించారు. సర్పంచ్ ఉగ్గిన నాగబాబు ఆధ్వర్యంలో చోడవరం మండలం నర్సయ్యపేటలో 250 మంది రోగులను వైద్యులు పరీక్షించారు. ఈ శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ డాక్టర్ విభాగం జిల్లా అధ్యక్షుడు బండారు సత్యనారాయణ పర్యవేక్షించారు. డాక్టర్స్ విభాగం కార్యదర్శి దేవరపల్లి రవి, ఎంపీపీ గాడి కాసు, ఎంపీడీవో శ్యామ్‌సుందర్, తహసీల్దార్ తిరుమలబాబు, ఈవోపీఆర్డీ చైతన్య, సర్పంచ్‌లు గాడి అప్పారావు, కోన చంద్రరావు, బండి నూకాలమ్మశ్రీను, శానాపతి రాజశేఖర్, శిరుబోళ్ల గణపతినాయుడు, పార్టీ మండలాధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, పట్టణాధ్యక్షుడు దేవరపల్లి సత్య పాల్గొన్నారు.

నాతవరం: వల్సంపేట సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తహసీల్దార్ ఎస్.ఎస్. శ్రీనివాస్‌నాయుడు గురువారం ప్రారంభించారు. ఈ శిబిరంలో 235 మంది రోగులను వైద్యాధికారులు ప్రసన్న, పద్మప్రియ, రాజేష్‌నాయుడు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ ఇట్టంశెట్టి శ్యామల, ఎంపీటీసీ సభ్యురాలు పల్లి భీమయ్యమ్మ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఇట్టంశెట్టి శ్రీను, ఎంఈవో కామిరెడ్డి వరహాలబాబు, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ పోలుపర్తి పార్థసారథి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ చినబాబు, పంచాయతీ కార్యదర్శి చందు పాల్గొన్నారు.



చీడికాడ మండలం జైతవరంలో స్టాళ్లను పరిశీలిస్తున్న ఎంపీపీ జయమ్మ, ఎంపీడీవో



నాతవరం: వల్సంపేటలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు అధికారులు



మాడుగుల మండలం సురవరంలో వైద్య సేవలందిస్తున్న దృశ్యం



మాడుగుల: పౌష్టికాహారంపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలిస్తున్న వైస్ ఎంపీపీ రాజారామ్



జైతవరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ప్రభుత్వం చేసిన మేలు ప్రజల్లోకి...

ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్





వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: ప్రభుత్వం చేసిన మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే... అనే కార్యక్రమంపై స్థానిక నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గొలుగొండ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, జేసీఎల్ కన్వీనర్లకు ఒక రోజు శిక్షణ నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షులు లెక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగేళ్లలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలకు ఊరిలోనే సేవలు అందించేందుకు గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించామన్నారు. సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించడంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డినే ప్రజలు చూడాలకుంటున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేసి టీడీపీ నాయకుల అంచనాలను పటాపంచలు చేశారన్నారు. గత టీడీపీ హయాంలో నాయకులు ఏ గ్రామానికి వెళ్లినా సంక్షేమ పథకాలు రాలేదని ప్రజలు వాపోయేవారన్నారు. గడపగడపకు పేరుతో ప్రజల దగ్గరకు వెళ్లే ధైర్యం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పాలకులకు వచ్చిందన్నారు. ఈ నెల 11వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకంటే..కార్యక్రమం చేపట్టాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు రోజూ షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలను ప్రశ్నావళిలో నమోదు చేయాలన్నారు. ఏఎంసీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైస్ ఎంపీపీ బాబ్జి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు నల్లబెల్లి శ్రీనువాసరావు, పార్టీ ఎస్సీ సెల్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత, యూత్ విభాగం మండలాధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణనాయుడు పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం

రోలుగుంట: జె.నాయుడుపాలెంలో శానాపతి దేవుడమ్మ పూరిల్లు దగ్ధమైంది. నాలుగు రోజుల క్రితం భవానీమాల ధరించిన ఆమె గురువారం దుర్గమ్మకు పూజ చేసుకుని జ్యోతి వెలిగించుకుంది. తర్వాత ఒక మూలన విశ్రాంతి తీసుకుని నిద్రపోయింది. ఈ క్రమంలో జ్యోతి నుంచి మంట రేగి కమ్మలకు అంటుకుని ఇల్లు కాలిపోయింది. మూడు ధాన్యం బస్తాలు, దుస్తులు, ఫర్నిచర్ కాలిపోయాయి. వీఆర్వో బుల్లిబాబు పరిశీలించి నష్ట నివేదికను తహసీల్దార్‌కు అందిస్తానని ఆయన తెలిపారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం



సంతోషిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు



రాంబాబును సత్కరిస్తున్న గ్రామస్తులు

దేవరాపల్లి: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొట్టాన రాంబాబుకు ఆయన స్వగ్రామం నాగయ్యపేటలో గురువారం పౌర సన్మానం చేశారు. ఆదిరెడ్డి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సభలో సర్పంచ్ కర్రి పుష్ప, ఎంపీటీసీ వంటాకు పైడితల్లమ్మ తదితర గ్రామ పెద్దలు, గ్రామస్తులు దుశ్శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేయడంతోపాటు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న రాంబాబు మాస్టారును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎంఈవో-1 బి. పడాల్‌దాస్ సూచించారు. బత్తి వెంకటరావు, వంటాకు శ్రీను, దాసరి గోవింద, గుల్లిపల్లి సింహాద్రప్పడు, నరేంద్ర, కొమ్మినేని సన్యాసినాయుడు, తమటపు శంభునాయుడు, చిటిమిరెడ్డి నాయుడు, కర్రి నాయుడు, చలుమూరి మురళీ పాల్గొన్నారు.

మాకవరపాలెం: తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయిని సంతోషిని హెచ్ఎం కోసూరు రాము, ఇతర ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

న్యాయవాదుల నిరసన

నర్సీపట్నం: కోర్టులో దాఖలు చేసే పిటిషన్లపై రూ.20 స్టాంప్ అతికించడాన్ని నిరసిస్తూ న్యాయవాదులు గురువారం విధులు బహిష్కరించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. రోజు కోర్టులో కక్షిదారులు తరపున క్రిమినల్, సివిల్ దావాల్లో వందల సంఖ్యలో పిటిషన్లు దాఖలు చేయాల్సి ఉంటుందని, దీనివల్ల కక్షిదారులపై ఆర్థికభారం పడుతుందని అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.సత్యనారాయణ తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధానం ఏపీలో అమలు చేయటం సరికాదన్నారు.

నేత్ర శస్త్రచికిత్సలకు 20 మంది ఎంపిక



కంటిపరీక్షలు చేస్తున్న వైద్యులు

చోడవరం రూరల్: లక్ష్మీపురంలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరంలో 20 మందికి కంటి శస్త్రచికిత్సలు అవసరమని డాక్టర్ ఎల్.వి.ప్రసాద్ కంటి ఆస్పత్రి వైద్య బృందం గుర్తించింది. ఈ శిబిరానికి హాజరైన రోగులకు సాయంత్రం 4 గంటల వరకు ఉచిత వైద్య పరీక్షలు చేశారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ శిరిసోళ్ల భవానీగణపతి ప్రారంభించారు. ఎల్.వి.ప్రసాద్ కంటి ఆస్పత్రి వైద్యులతో కంటి పరీక్షలు, సీవోఎస్ క్యాన్సర్ ఆస్పత్రి వైద్యులతో క్యాన్సర్ పరీక్షలు చేశారు. 90 మందికి కంటి పరీక్షలు చేయగా, వీరిలో 30 మందికి తక్కువ ధరలో కళ్లద్దాలను అవసమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. 31 మందికి క్యాన్సర్ పరీక్షలు చేయగా, వీరిలో ఇద్దరికి పాజిటివ్‌గా గుర్తించి విశాఖ ఆస్పత్రికి రిఫర్ చేశారు. ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రి వైద్య సిబ్బంది సీతారామం, ప్రాచి, దయాసాగర్, ఐ.కాత్యాయని, ఆర్.స్వాములు, గాంధీ, సంతోష్, నరేష్, కేన్సర్ ఆస్పత్రి వైద్యులు సరిత, డాపిని, నాగరాజు, కిరణ్ వైద్యసేవలు అందించారు.

సంఘ సభ్యులకు 6 శాతం డివిడెండ్



మాట్లాడుతున్న పర్సన్ ఇన్‌చార్జి మద్దు తాతబాబు

రోలుగుంట: తమ సొసైటీ సభ్యులకు షేరు ధనంపై 6 శాతం డివిడెండ్ త్వరలో ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు స్థానిక పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మద్దు తాతబాబు తెలిపారు. ఇక్కడ పీఏసీఎస్ ఆవరణలో గురువారం జనరల్ బాడీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గత సమావేశంలో అంశాలు, అమలు గురించి ఈ సందర్భంగా సీఈవో మద్దు మహేష్ వివరించారు. 60 ఏళ్లు దాటిన వారి రూ.15 వేల బీమా రూ.30 వేలకు, 60 ఏళ్లలోపు వారికి రూ.30 వేలను రూ.60 వేలకు పెంచాలని సంఘ సభ్యులు కోరారు. దీనిపై సెంట్రల్ బ్యాంకు అధికారులకు నివేదిస్తామని పర్సన్ ఇన్‌చార్జి తెలిపారు. డైరెక్టర్లు యర్రంశెట్టి అప్పలనాయుడు, దారపురెడ్డి నారాయణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు శెట్టి సత్యనారాయణమూర్తి, సొసైటీ సీనియర్ నాయకుడు యర్రంశెట్టి రాజారావు, మద్దు గైరమ్మ సత్యం పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు బోధన సామగ్రి వితరణ



దివ్యాంగ విద్యార్థులకు బోధన సామగ్రి అందిస్తున్న సభ్యులు

రావికమతం: దివ్యాంగుల సేవ సాక్షాత్తూ దైవ సేవతో సమానమని ఎంఈవోలు తలుపులు, బ్రహ్మాజి తెలిపారు. మండలంలోని 48 మంది దివ్యాంగ విద్యార్థులకు రూ.20 వేల విలువైన బోధన సామగ్రిని రోటరీ క్లబ్ విశాఖ సెంటినియల్ ప్రెసిడెంట్ కె.వి.వి.ఎస్ మూర్తి గురువారం వితరణగా అందించారు. మేడివాడ హైస్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవోలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఆదర్శంగా నిలిచిన రోటరీ క్లబ్ విశాఖ సెంటినియల్ సేవలను ప్రశంసించారు. గతంలోనూ ఇక్కడ విద్యార్థులకు పలు ఉపకరణాలను అందించారన్నారు. వారి సేవలను మరువలేమన్నారు. హెచ్ఎం రామారావు, ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మినాయుడు, సీఆర్పీ రామారావు పాల్గొన్నారు.

మాడుగుల పీఏసీఎస్‌కు రూ.12 లక్షల వడ్డీ రాయితీ



రైతులకు వడ్డీ రాయితీ చెక్కులు అందజేస్తున్న ఎంపీపీ రామధర్మజ, తదితరులు

మాడుగుల: రైతులకు వెన్నుముకగా నిలుస్తున్న సహకార సంఘాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వేమవరపు రామధర్మజ తెలిపారు. గురువారం స్థానిక సహకార సంఘంలో రైతులకు వడ్డీ రాయితీ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. రుణాలు సకాలంలో చెల్లించిన వారికి పరపతి పెరగడంతోపాటు ప్రభుత్వ రాయితీలు అందుతాయన్నారు. సంఘ సీఈఓ బి. ఈశ్వరరావు మాట్లాడుతూ సంఘంలో 482 మంది సభ్యులకు మూడు శాతం వడ్డీ రాయితీ కింద రూ.12 లక్షలు మంజూరయ్యాయన్నారు. సంఘానికి నూతన భవనం మంజూరైందన్నారు. రబీ వ్యవసాయం పెట్టుబడికి సంబంధించి 60 పైసల వడ్డీకి ఎకరాకు రూ. 66 వేలు, బంగారు ఆభరణాలుపై తులానికి రూ. 42 వేల చొప్పున 78 పైసల వడ్డీపై అందిస్తున్నామన్నారు. పర్సన్ ఇన్‌చార్జి పెరుమళ్ల వెంకటరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, ఆర్బీకే చైర్మన్ కుక్కర శ్రీధర్, సంఘ డైరెక్టర్లు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: జోగునాధునిపాలెం జర్నలిస్టు కాలనీలో గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ గురువారం శంకుస్థాపన చేశారు. ఏపీ డబ్ల్యూజే నాయకులు చింతకల కిశోర్, బేరా బాబ్జి అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.10 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. పాత్రికేయ ప్రతినిధులు ఆయన్ను సన్మానించారు.